క్లుప్తంగా

తప్పుడు కేసులు బనాయించడం దారుణం


గ్రీష్మంత్ రెడ్డి

నందలూరు: అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు వైఎస్సార్‌సీపీ నాయకులు గడికోట వెంకటసుబ్బారెడ్డిపై పోలీసులు తప్పుడు కేసులు బనాయించడం దారుణమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకుడు పల్లె గ్రీష్మంత్‌రెడ్డి పేర్కొన్నారు. విలేకరులతో బుధవారం ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం గుండ్లూరు గ్రామంలోని తన స్థలంలో రూ. 7 లక్షల విలువచేసే సామగ్రి దొంగలించడం జరిగిందన్నారు. ఆయన పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టినా సరే ఇంతవరకు విచారణ జరపలేదని ఆరోపించారు. పైగా ఆయనపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం సిగ్గు చేటు అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే తన రాజకీయ భవిష్యత్తు కొనసాగుతుందని వెంకటసుబ్బారెడ్డి తేల్చి చెప్పడంతో ఎలాగైనా పగ తీర్చుకోవాలని ఇలాంటి కేసులు పెట్టి హింసించడం సమంజసంకాదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడవద్దని, పార్టీ ప్రతి ఒక్కరికీ అండగా ఉంటుందని అన్నారు.

28న రాజంపేటలో జాబ్ మేళా

రాజంపేట టౌన్: పట్టణంలోని కాకతీయ విద్యా సంస్థ ఆవరణలో ఈ నెల 28న ఉదయం 10 గంటల నుంచి జాబ్ మేళా నిర్వహించనున్నట్లు న్యాక్ శిక్షణా కేంద్రం ఇన్‌ఛార్జ్ జి.శంకరయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ మేళాలో ఎల్‌అండ్‌టీ కంపెనీ ప్రతినిధులు పాల్గొని మౌఖిక పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఐటీఐ, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్, ప్లంబింగ్, వెల్డింగ్, కార్పెంటర్ ట్రేడ్‌లో ఉత్తీర్ణులైనవారితోపాటు పది, ఇంటర్మీడియట్, చదివిన 18–35 ఏళ్ల లోపు అభ్యర్థులు జాబ్ మేళాలో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులకు చెన్నై, కాంచీపురంలో మూడు నెలల పాటు ఉచిత భోజన సౌకర్యం, శిక్షణ ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 7989733065, 8247035161లో సంప్రదించాలని తెలిపారు.

పేదలకు చీరల పంపిణీ


పేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న భక్తవత్సలం, కుటుంబ సభ్యులు

రాయచోటి టౌన్: ప్రతి ఒక్కరూ పేదలకు సాయం చేయాలని పాత రాయచోటి అగస్త్యేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త మండ్ల భక్తవత్సలం కోరారు. తన భార్య జయంతిని పురస్కరించుకొని రాయచోటి అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో 250 మంది పేదలకు బుధవారం చీరలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దాన గుణం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిరూపేష్, పావని, దాతృత్, జోష్టితి, శ్రావ్య మంజునాథ్, ధనాంజి, జగదీష్, శశిధర్, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ధర్మం వైపే దైవం


ఉపన్యాసం చేస్తున్న వెంకటరమణ

రాజంపేట టౌన్: ధర్మం ఎక్కడ ఉంటుందో.. దైవం అక్కడే ఉంటుందని టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్యులు గంగనపల్లె వెంకటరమణ తెలిపారు. పట్టణంలోని ఎర్రబల్లి కోదండరామాలయంలో బుధవారం ఆయన ధార్మికోపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ మహా భారతంలో ఉన్న ధర్మ, అర్థ, కామ మోహాల విషయాలు ప్రపంచమంతా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉల్లంగి నాగరాజు, నరసింహ, సీవీ.నరసయ్య, కేతినేని వెంకటకృష్ణ, పిచ్చిరాజు, పంతులు బాబు, సరస్వతమ్మ, జక్కల ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు ఇచ్చే ఆస్తి విద్యే


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న యాదవ్ ఎంప్లాయిస్ సొసైటీ సభ్యులు

రాయచోటి టౌన్: పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి ఏదైనా ఉందంటే అది విద్య మాత్రమేనని యాదవ్ ఎంప్లాయిస్ సొసైటీ సభ్యుడు వై.రెడ్డెయ్య యాదవ్ అన్నారు. రాయచోటి వీరభద్రస్వామి ఆలయంలో 2025 సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించారు. రెడ్డెయ్య మాట్లాడుతూ యాదవులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఉన్నత పదవులు సాధించేలా చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసయాదవ్, సుబ్బయ్యయాదవ్, ప్రసాద్‌యాదవ్, పద్మయాదవ్, కుమార్‌యాదవ్, శంకర్, గుంజు కృష్ణయ్య, రామాంజనేయులు, మహేష్, రవి, జనార్దన్, సాయి, వెంకటశివ, రమణ పాల్గొన్నారు.


రాయచోటి టౌన్: ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న క్రైస్తవులు


రాజంపేట టౌన్: ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు, విశ్వాసులు

కరుణామయుడు ఏసుక్రీస్తు

రాజంపేట టౌన్: ఆకాశంలో తార వెలుగొందగా.. దివి నుంచి భువుకి బాల ఏసు ఏతెంచగా.. భూలోకాన సంబరాలు మిన్నంటగా.. దూతలు గేయాలు ఆలపించగా.. క్రైస్తవులు, విశ్వాసుల్లో ఆనందం వెల్లివెరిసింది. క్రైస్తవులు, విశ్వాసులు క్రిస్మస్ వేడుకను బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. మానవాళి మధ్య శాంతి, కరుణ, సహోదర ప్రేమ నెలకొల్పేందుకే క్రీస్తు భూలోకానికి వచ్చారని, ఏసు జననం మానవాళికి రక్షణ కవచమని ఆయా చర్చిల పాస్టర్లు తమ సందేశాన్ని తెలియజేశారు. క్రిస్మస్ పండగను పురస్కరించుకొని చిన్నా, పెద్దా నూతన దుస్తులు ధరించి చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ప్రార్థనల అనంతరం చర్చిల్లో ప్రేమ విందు ఏర్పాటు చేశారు. పేదలు, ధనవంతులు అన్న తేడా లేకుండా హోదాలను పక్కన పెట్టి విందు ఆరగించారు. కాగా కుల, మతాలకు అతీతంగా క్రైస్తవ మిత్రులకు, ఆత్మీయులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు. దూర ప్రాంతాల్లో ఉండే మిత్రులకు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

రాయచోటి టౌన్: దయ, ప్రేమ, అనురాగం పంచిన ఏసుక్రీస్తు మార్గం అందరికీ మార్గదర్శమని కీస్తు బోధకులు చెప్పిన ఉపన్యాసాలతో క్రిస్మస్ వేడుకలు ఎంతో భక్తిశ్రద్ధలతో సాగాయి. రాయచోటి పట్టణంలోని అన్ని చర్చిలలో క్రైస్తవులు బుధవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చి ఫాదర్లు ఏసు చూపిన మార్గాన్ని తెలియచేసే విధంగా బోధన చేశారు. అనంతరం బంధు మిత్రులతో కలిసి విందు భోజనాలు చేశారు. అన్ని మతాల మిత్రులు విందులో పాల్గొన్నారు.

లోకరక్షకుడు ఏసు ప్రభు

సిద్దవటం: ప్రభువైన ఏసుక్రీస్తు లోకాన్ని రక్షించేందుకు భువికి వచ్చారని సిద్దవటంలోని గ్రేస్ ప్రార్థనా మందిరం పాస్టర్ యోహాన్ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లె, భాకరాపేట, బెటాయలిన్ ఎదురుగా, బైబిల్ మిషన్ స్వస్థత శాల, శాంతినగర్, సిద్దవటంలోని ఎగువపేట, దిగువపేట, ఎస్.రాజంపేట, వంతాటిపల్లె, టక్కోలి, కడపాయపల్లె, నిర్మల గిరికాలనీ, వెలుగుపల్లి, జ్యోతి గొల్లపల్లి మరిన్ని చర్చిలలో బుధవారం క్రిస్మస్ పండగ భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఫాస్టర్ యోహాన్ మాట్లాడుతూ ఏసు ప్రభువు కరుణామయుడై పాపులను రక్షించేందుకు వచ్చారన్నారు. క్రైస్తవ లోకానికి క్రీస్తు పుట్టుకకు మించిన ఆనందం మరొకటి లేదన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేయించారు.


పెనగలూరు: చక్రంపేట చర్చిలో కేక్ కట్ చేస్తున్న భక్తులు

చిన్నమండెం: చిన్నమండెం మండల వ్యాప్తంగా క్రైస్తవ సోదరులు బుధవారం క్రిస్మస్ ఘనంగా నిర్వహించుకున్నారు. సమీప ప్రాంతాలలోని చర్చిలకు ఉదయాన్నే వెళ్లి ఫాస్టర్లు చెప్పిన సందేశాన్ని ఆలకించారు. ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. బంధుమిత్రులతో విందు ఆరగించారు.

పెనగలూరు: మండలంలో బుధవారం క్రిస్మస్ వేడుకను ఘనంగా జరుపుకొన్నారు. కొత్త దుస్తులు ధరించి చర్చిలలో ప్రార్థనలు చేశారు. పెనగలూరులోని వినాయక నగర్ వద్ద ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరం, ప్రభుత్వ ఆసుపత్రి వెనుకవైపు ఏలిము ప్రార్థనా మందిరంలో సంఘ పెద్ద సుందర్ రాజు, కృపా గాస్పెల్ చర్చి ఫాదర్ జోసఫ్, చక్రంపేట వద్ద ఉన్న కార్మికుల ప్రార్థనా మందిరంలో పాస్టర్ దయాప్రేమ్ సాగర్, కొండూరులో చర్చి పాదర్ జై శివలింగం, తిరణంపల్లి చర్చిలో సిద్ధవరం చర్చి ఫాదర్ యానాదయ్య దైవ ప్రసంగం వినిపించారు.

గాలివీడు: ప్రేమ కరుణ సేవకు ప్రతీక క్రిస్మస్ పండుగ అని క్రైస్తవ మత పెద్దలు అన్నారు. పట్టణంలోని కర్మెల్ ప్రార్థనా మందిరంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీస్తు తాను నమ్మిన వారి కోసం బలిదానాలకు సైతం వెనుకాడని గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రత్నం, జయన్న, విశ్వాసులు పాల్గొన్నారు.

వీరబల్లి: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని వీఆర్‌డీఎస్ సంస్థ నాయకుడు సురేంద్రరెడ్డి స్థానిక చర్చిలో కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ క్రీస్తు సందేశాన్ని అర్థం చేసుకొని ఐక్యమత్యంతో మెలుగుతూ ఎదుటవారిని క్షమించే గుణాన్ని అలవరుచుకోవాలని తెలిపారు. పాస్టర్ ఏసుపాదం మాట్లాడుతూ ఈ క్రిస్మస్ పండుగ అందరికీ శాంతిని ఇవ్వాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నామన్నారు. నోయల్, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

సుండుపల్లె: మండలంలోని పింఛాలోని బెరాక ప్రార్థనా మందిరంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాస్టర్ నిరంజన్ మాట్లాడుతూ విశ్వ మానవాళికి తన ప్రేమను పంచడానికి, పాపులను రక్షించడానికి ఈ లోకానికి ఏసుక్రీస్తు వచ్చారన్నారు. తన బోధనలతో మానవాళిని సన్మార్గంలో నడిపిన దయామయుడు ఏసుక్రీస్తు అని కొనియాడారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి పిల్లలకు, పెద్దలకు పంచిపెట్టారు. ఈ ప్రార్థనలో పెద్ద సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.


లక్కిరెడ్డిపల్లి: క్రీస్తు సందేశ ప్రార్థనలో పాల్గొన్న ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

ప్రేమ తత్వమే క్రీస్తు సందేశం

లక్కిరెడ్డిపల్లి: ప్రేమ తత్వమే క్రీస్తు సందేశమని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఈడిగపల్లి చర్చిలో ఫాదర్ ఏసుతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. లక్కిరెడ్డిపల్లి సెయింట్ జోసెఫ్ కేథలిక్, లూథరన్, మద్దిరేవుల చర్చి, మిస్పా చర్చిలలో క్రీస్తు జయంతి నిర్వహించారు. క్రీస్తు సందేశాన్ని పలువురు పాస్టర్లు ప్రజలకు వినిపించారు. ఆయన మాట్లాడుతూ క్రీస్తు జగతికి జ్యోతిగా జన్మించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదర సోదరీమణులు, భక్తులు పాల్గొన్నారు.

పుల్లంపేట: మండలంంంలోని ఉడుమువారిపల్లి సమీపంలోని కడప–చెన్నై జాతీయ రహదారిపై వెలసిన బెతేలియా చర్చి నందు బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు క్రిస్మస్ తాత, తదితర వేషధారణలో అలరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

రేషన్ డీలర్లకు దరఖాస్తుల ఆహ్వానం

చిన్నమండెం: చిన్నమండెం మండలంలో ఖాళీగా ఉన్న చౌక దుకాణ డీలర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తహసీల్దారు నరసింహులు తెలిపారు. ఈ నెల 30వతేదీ లోగా అర్హులు దరఖాస్తు చేసుకోవాలని, జనవరి 7న రాత పరీక్ష ఉంటుందని తెలిపారు. కలిబండ(ఓసీ), చిన్నర్సుపల్లి(ఓసీ), మాలపల్లి(హెచ్/ఓ), చిన్నమండెం (ఓసీ–మహిళ–పీడబ్ల్యూబీడీ), చిన్నమండెం–2(ఎస్టీ–మహిళ), జల్లావాండ్లపల్లె (హెచ్/ఓ ఓసీ), కొత్తపల్లి (బిసి–బి మహిళ), ఆర్అండ్‌కాలనీ (హెచ్‌ఓ) మల్లూరు(ఓసీ), ఎస్ఆర్ఎన్ కాలనీ (హెచ్‌ఓ) మల్లూరు(ఈడబ్ల్యూఎస్ మహిళ), మల్లూరు (ఓసీ), తిమ్మారెడ్డిగారిపల్లె (హెచ్‌ఓ), మల్లూరు(బీసీ–సి), కదిరివాండ్లపల్లి (హెచ్‌ఓ), వండాడి(ఎస్సీ), గుట్టకిందపల్లి (హెచ్‌ఓ) దిగువగొట్టివీడు(ఎస్సీ–మహిళ), కేశాపురం ఓసీ–మహిళ), రెడ్డివారిపల్లి (హెచ్‌ఓ), చిన్నమండెం(బీసీ–బి), సి.పొలిమేరపల్లి(ఓసీ)లలో ఖాళీలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై స్థానికంగా నివాసం ఉన్న 18–40 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన వారు దరఖాస్తు చేయాలన్నారు.

అంగన్ వాడీ పోస్టులకు

పెనగలూరు: మండలంలో ఖాళీగా ఉన్న ఆరు అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు దరఖాస్తులు పంపాలని సీడీపీఓ విజయ జ్యోతి తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు ఖచ్చితంగా పదో తరగతి పాసై ఉండాలన్నారు. 2024 జూలై నాటికి 21–35 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునే వారికి వివాహమై ఉండాలని, రిజర్వేషన్ల వారీగా ఇండ్లూరు–1 ఓసీకి కేటాయించడం జరిగిందని తెలిపారు. బెస్తపల్లి(ఈడబ్ల్యూఎస్), తిరుమలరాజు పేట(బీసీ–బి) కొత్త దామనచర్ల(ఎస్టీ), పొందలూరు(ఎస్సీ), అప్పారావుపేట(ఎస్సీ) స్థానాలు ఖాళీలు ఉన్నాయన్నారు.

రాయచోటి మండలంలో

రాయచోటి అర్బన్: రాయచోటి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న మినీ అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు జనవరి 2వ తేదీలోగా అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీవో సుగుణ తెలిపారు. రాయచోటి మండలం బొట్లచెరువు, పెమ్మాడపల్లె,, సంబేపల్లె మండలం గుదియవాండ్లపల్లె గ్రామాల్లో అంగన్‌వాడీ హెల్పర్, సంబేపల్లె మండలం కె.మాదిగపల్లె మినీ అంగన్‌వాడీ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. 21–35 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని, పదో తరగతి పాసై ఉండాలని ఆమె తెలిపారు.

వెలిగల్లుకు హంద్రీ–నీవా నీరివ్వాలి


మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి

రాయచోటి అర్బన్: హంద్రీ–నీవా నీటితో వెలిగల్లు జలాశయం నింపాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి డిమాండ్ చేశారు. రాయచోటి సీపీఐ కార్యాలయంలో రైతు సంఘం జిల్లా ప్రథమ రైతు మహాసభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నష్టం కలిగించే నల్ల చట్టాలను వెంటనే కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలన్నారు. రైతులకు బ్యాంకుల ద్వారా మంజూరు చేసిన రుణాలన్నింటినీ వెంటనే మాఫీ చేయాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, వెలిగల్లు ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వలతోపాటు, పిల్ల కాల్వల నిర్మాణం పూర్తిచేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు, ఎస్.శ్రీనివాసులు, భాస్కరరెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, లక్ష్మిరెడ్డి, రామచంద్రారెడ్డి, నాగార్జునాజు, కిషోర్, కుమార్‌రాజు, రెడ్డెయ్య, శివారెడ్డి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

కళాకారుడి హత్యపై నాయకుల విచారణ


కళాకారుడి హత్యపై విచారిస్తున్న ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ నేతలు

గాలివీడు: మండలంలోని బోరెడ్డిగారిపల్లె బస్టాపు వద్ద ఈ నెల 23న తెల్లవారుజామున జరిగిన కళాకారుడు మల్లెల వెంకటరమణ (25) హత్యపై ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ, ప్రజా సంఘాల నాయకులు బుధవారం విచారించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రముఖ న్యాయవాది టి.ఈశ్వర్ నేతృత్వంలో పలువురు నాయకులు వెంకటరమణ హత్యకు గురైన ప్రాంతాన్ని సందర్శించి, హత్య జరగడానికి గల కారణాలను ప్రత్యక్ష సాక్షులు, గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. విలేకరులతో ఈశ్వర్ మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి సీఐ, పోస్టుమార్టం నిర్వహించిన డాక్టర్, డీఎస్పీ కష్ణమోహన్‌ను నిజ నిర్ధారణకమిటీ విచారించాల్సి ఉందన్నారు. హత్య జరిగిన ప్రాంతంలో పోలీసులు వదిలేసిన ఆధారాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రమేష్, వి.శ్రీనివాసులు, ఏపీ వడ్డెర విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి మారుతి శంకర్, జీవానందం, కోటకొండ రవిశంకర్, భోగేశ్వర్, బండల శీను, శ్రీరాములు, రెడ్డయ్య పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థినుల ప్రతిభ


విద్యార్థినులు, ఉపాధ్యాయులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ సోమశేఖర్

కలికిరి: స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే వెనకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారు. విప్రో ఎర్థియన్ అవార్డ్స్ – 2024కు సంబంధించి జాతీయ స్థాయిలో మొత్తం 1550 పాఠశాలల నుంచి ప్రాజెక్టులను సమర్పించారు. వాటిలో 23 ప్రాజెక్టులను ఆ సంస్థ అవార్డులకు ఎంపిక చేసింది. వీటిలో దక్షిణ భారత దేశం నుంచి రెండు ప్రాజెక్టులకు చోటు దక్కగా ఒకటి కలికిరి జ్యోతిబాపూలే వెనకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాల. ఈ పాఠశాల విద్యార్థినులు జె.శ్రీరూపిక, కె.ఖ్యాతి, టి.భవ్యశ్రీ, ఎం.చందన అగర్వాల్, పి.సుప్రియ టీం 'సస్టైనబులిటి అండ్ ఎన్విరాన్‌మెంట్' అనే అంశంపై ఏర్పాటు చేసిన ప్రాజెక్టు ఎంపికై ంది. ప్రాజెక్టు రూపొందించిన విద్యార్థినులకు ఈ ఏడాది ఫిబ్రవరి 21, 22 తేదీలలో బెంగళూరులో విప్రో ఫౌండేషన్ చైర్మెన్ రిషద్ ప్రేమ్ జీ అవార్డు అందజేయనున్నారు. పాఠశాల విద్యార్థినులు రూపొందించిన ప్రాజెక్టు జాతీయ స్థాయిలో ఎంపిక కావడం పట్ల విద్యార్థినులను, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులు అప్సానా, స్వర్ణకుమారి, దిల్షాద్ బేగంను ప్రిన్సిపాల్ వై.సోమశేఖర్ బుధవారం అభినందిచారు.

కరాటేలో చిన్నారి హేమాంష్ భళా


హేమాంష్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె : ఆరేళ్లకే కరాటేలో బ్లాక్‌బెల్ట్ సాధించడమే కాకుండా, చెన్నైకు చెందిన కలాం బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోనూ మదనపల్లెకు చెందిన చిన్నోడు డిపి.హేమాంష్ చోటు దక్కించుకున్నాడు. బుధవారం ఎమ్మెల్యే షాజహాన్‌బాషా చేతుల మీదుగా కలాం బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికేట్, మెడల్, మొమెంటోను అందుకున్నాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, హేమాంష్‌ను ఆశీర్వదించారు. శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ ఏఆర్.సురేష్‌ను అభినందించారు.

పింఛా కాల్వలు పూడ్చితే కఠిన చర్యలు

సుండుపల్లె: మండలంలోని పింఛా ఎడమ, కుడి కాల్వలతోపాటు పిల్ల కాల్వలను పూడ్చితే చర్యలు తప్పవని జల వనరులశాఖ ఏఈఈ నాగేంద్ర నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. కుడి కాల్వను శివరామపురం దగ్గర పూడ్చివేయడంతో దిగువ ప్రాంతంలోని పొలాలకు నీరు వెళ్లకుండా నిలిచిపోయిందన్నారు. పూడ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

సర్పంచుకు పరామర్శ


వెంకటరెడ్డిని పరామర్శించిన శ్రీకాంత్‌రెడ్డి

రామాపురం: మండలంలోని రాచపల్లె సర్పంచ్ వెంకటరెడ్డిని బుధవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకుని కడపలో నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వెంకటరెడ్డిని కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితులను శ్రీకాంత్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు స్పాట్ అడ్మిషన్లు

మదనపల్లె సిటీ: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం ఓపెన్ స్కూల్‌లో తత్కాల్ కింద పదో తరగతి ఇంటర్మీడియట్‌కు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ పి.మహమ్మద్‌ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. తత్కాల్ కింద అపరాధ రుసుముతో అభ్యర్థులు అడ్మిషన్ పొందవచ్చునని తెలిపారు. అభ్యర్థులు అడ్మిషన్ల కోసం జెడ్పీ ఉన్నత పాఠశాలలలోని ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్‌లో లేదా 8121852786ను సంప్రదించాలని కోరారు.

హార్సిలీహిల్స్‌పై నో ప్లాస్టిక్



గాజు నీటి బాటిళ్లు

బి.కొత్తకోట మండలంలోని పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌పై పర్యావరణ పరిరక్షణ కోసం టూరిజం అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. కొండకు వచ్చే సందర్శకులు తాగునీటి బాటిళ్లను కొనుగోలు చేస్తుంటారు. మొన్నటిదాక ప్లాస్టిక్ నీటి బాటిళ్లను విక్రయిస్తూ వచ్చారు. తాగేసిన ప్లాస్టిక్ బాటిళ్లకు రోడ్లపై పరబోస్తుండటంతో టూరిజం అధికారులు ప్లాస్టిక్ లేకుండా చూసేందుకు గాజు బాటిళ్లలో నీటి విక్రయాలు ప్రారంభించారు. ప్రస్తుతం టూరిజం బార్, రెస్టారెంట్‌లో గాజు బాటిళ్లు మాత్రమే అందుబాటులో ఉంచారు. టూరిజం మాదిరిగా వ్యాపారులు ఇదే పంథా కొనసాగిస్తే కొండపై ప్లాస్టిక్ లేకుండా చేయవచ్చు.

మచ్చలేని మహానాయకుడు వాజ్‌పేయి


రాజంపేట టౌన్: వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


లక్కిరెడ్డిపల్లి: వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

రాజంపేట టౌన్: మచ్చలేని నాయకుడు దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయి అని బీజేపీ, జనసేన నాయకులు కొనియాడారు. స్థానిక పాత బస్టాండు సర్కిల్‌లో బుధవారం వాజ్‌పేయి శత జయంతి నిర్వహించారు. తొలుత వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ వాజ్‌పేయి సుపరిపాలనను పరిచయం చేసిన పరిపాలనాధ్యక్షుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగోతు రమేష్‌నాయుడు, పిండి బోయిన కృష్ణయాదవ్, ఎల్లటూరు శ్రీనివాసరాజు, పోతుగుంట రమేష్‌నాయుడు, పి.నాగేశ్వరరావు, రమణారెడ్డి, సురేష్‌రాజు, షబ్బీర్ అహమ్మద్, హిమగిరి, శివ, గుణవర్మ, సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి: భారతదేశ మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవం లక్కిరెడ్డిపల్లి బీజేపీ సీనియర్ నాయకులు కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో జయచంద్ర నాయుడు, రెడ్డన్న, ఎం రామచంద్రయ్య, గురుస్వామి రమణ, శ్రీనివాసులు, నారాయణలు మాట్లాడుతూ మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి


పెన్షనర్లను సన్మానిస్తున్న దృశ్యం

పీలేరు : పెన్షనర్ల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. చంద్రారెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పెన్షనర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ప్రభుత్వం స్పందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీ, డీఏ బకాయిలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆడిటర్ గౌతమ్ మాట్లాడుతూ పింఛనుదారులందరూ తమ ఆదాయపు పన్ను రిటర్నులను వెంటనే దాఖలు చేయాలన్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ గురించి వివరించారు. అనంతరం పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మానవతా చైర్మన్ వంగిమళ్ల రామచంద్ర, యూటీఎఫ్ నాయకులు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

బి.కొత్తకోట: ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనడంతో ఓ యువకుడి కాలు విరిగిన ఘటన బుధవారం బి.కొత్తకోటలో జరిగింది. మండల కేంద్రంలో నివాసముంటున్న మెకానిక్ అఫ్రీద్ (20) బైక్‌పై పీటీఎం రోడ్డులో వెళ్తున్నారు. ఏటి బ్రిడ్జి వద్ద ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీకొంది. కింద పడిపోయిన ఘటనలో అఫ్రిద్ కాలు విరగడంతో బాధితుడిని 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. స్థానిక పోలీసులు సంఘటన వివరాలు సేకరించారు.

మట్టి టిప్పర్ సీజ్

గుర్రంకొండ: మండల కేంద్రంలో మట్టి టిప్పర్‌ను సీజ్ చేసినట్లు ఏఎస్ఐ నరసింహులు తెలిపారు. గుర్రంకొండకు సమీపంలో బుధవారం మట్టి తవ్వి అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను తహసీల్దార్ శ్రీనివాసులు, వీఆర్వో సదాశివప్ప సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు తనిఖీలు చేసినట్లు అధికారులు తెలిపారు. కేసు నమోదు జరిమానా విధించి చర్యలు తీసుకొంటామని ఏఎస్ఐ తెలిపారు.

ప్రపంచ శాంతికి క్రీస్తుమార్గమే అనుసరణీయం

మదనపల్లె సిటీ: ప్రపంచ శాంతికి క్రీస్తుమార్గమే అనుసరణీయమని మదనపల్లె డివిజన్ సంఘ కాపరి రెవ. డాక్టర్ సునిల్ వరకుమార్ హితవు పలికారు. మదనపల్లె పట్టణం జెసీఎం చర్చిలో బుధవారం క్రిస్మస్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన క్రైస్తవులను ఉద్దేశించి దైవ సందేశం ఇచ్చారు. మానవుల కష్టాలు,పాపాలు తొలగించేందుకే క్రీస్తు మనిషి రూపంలో జన్మించారని, మనందరి పాప భారాన్ని శిలువపై మోసి రక్తాన్ని చిందించారని వివరించారు. అందుకే క్రీస్తు లోక రక్షకుడని కొనియాడారు. క్రీస్తు మార్గంలో అందరూ పయనించాలని సూచించారు. మానవత్వానికి చెడు నుంచి మంచికి, దురాస నుంచి దాతృత్వం,త్యాగాలను జీసస్ బాటలు వేశారన్నారు. కార్యక్రమంలో జెసీఎం చర్చి కార్యదర్శి భక్తవత్సలం, కోశాధికారి ఆనంద్, వైఎస్సార్ సీపీ మున్సిపల్ కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్, ఆర్టీసీ సీసీఎస్ రాష్ట్ర డెలిగేట్ వినోద్‌కుమార్, సభ్యులు సూరి తదితరులు పాల్గొన్నారు.